# నా బిడ్డలాంటి హరిప్రియను
# భారీ మెజార్టీతో గెలిపించండి..

- ఉద్యమాల పురిటి గడ్డ ఇల్లెందు నియోజకవర్గం
- మాకు బాస్‌లు ఎవరూ లేరు. మీరే మాకు బాస్‌లు..
- తలకాయ తెగిపడ్డా కరెంటు మోటర్లకు మీటర్లు పెట్టం
- ఇల్లెందు ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

భద్రాద్రి కొత్తగూడెం, నమస్తే తెలంగాణ/ఇల్లెందు, నవంబర్ 1: గత ఎన్నికల్లో పది హామీలిచ్చి వంద పనులు చేశామని ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గుర్తుచేశారు. ఇల్లెందు నియోజకవర్గం ఉద్యమాల పురిటిగడ్డ అని అన్నారు. ఇక్కడి నుంచి బీఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న తన బిడ్డలాంటి హరిప్రియను గెలిపించాలని పిలుపునిచ్చారు. 'ఎన్నికలు వస్తాయి. పోతాయి. అవి జరిగేది ఖాయం. మిమ్మల్ని ఒకటే ప్రార్థిస్తున్నా. ప్రజలు ఇంకా పరిణితి చెందాలి. ఓటు వేసేటప్పుడు ఆలోచించాలి. మంచి ఆలోచనతో ఓటు వేస్తే మంచి పాలన మన దగ్గరకు వస్తుంది. కేసీఆర్ చెప్పిన మాటల గురించి గ్రామాల్లో చర్చ పెట్టండి.' అని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెంలో బుధవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. మంచి ఎమ్మెల్యేను గెలిపిస్తే మంచి ప్రభుత్వం వస్తుందని అన్నారు. ఓటు మీ చేతిలో ఉందని, ఆగం కావద్దని విజ్ఞప్తి చేశారు. సన్నాసులకు ఓట్లు వేయొద్దని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏంచేసిందని కొంతమంది అంటున్నారని, మరి ఏం చేసిందో మీ అందరికీ తెలుసునని అన్నారు. పది హమీలిచ్చి వంద పనులు చేశామని గుర్తుచేశారు. రైతుబంధు, దళిత బంధు, రైతుబీమా, మిషన్ భగీరథ వంటి పథకాలను చెప్పకుండానే చేశామని వివరించారు. కరెంటుపై ప్రధాని మోదీ పిచ్చిమాటలు మాట్లాడుతున్నాడని సీఎం కేసీఆర్ విమర్శించారు. రైతుల వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలంటూ ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. అది ఎంత వరకూ సమంజసమో మోదీయే చెప్పాలని ప్రశ్నించారు. అందుకే తన తలతెగిపడ్డా రైతుల మోటర్లకు మీటర్ల పెట్టనని స్పష్టం చేశానని అన్నారు. ఒకనాడు నీళ్లలేక బీళ్లుగా ఉన్న తెలంగాణలో ఇప్పుడిప్పుడే రైతులు ముఖాలు పచ్చగా కన్పిస్తున్నాయని అన్నారు. ఇలాంటి సమయంలో రైతులకు రైతుబంధు ఇచ్చి ఆదుకున్నానని గుర్తుచేశారు. అందుకే రాష్ట్రంలో 3 కోట్ల మిలియన్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని వివరించారు. త్వరలో సీతారామ ప్రాజెక్టు పూర్తయితే మరో కోటి టన్నుల ధాన్యం దిగుబడి కూడా వస్తుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఏవో పిచ్చికూతలు కూస్తున్నారని విమర్శించారు. వారి పాలనలో రూ.200 పింఛను ఇస్తే.. మన ప్రభుత్వంలో రూ.2016, రూ.4016 చొప్పున పింఛన్లు ఇస్తున్నామని వివరించారు. ఎమ్మెల్యే హరిప్రియకు ఒక చరిత్ర ఉందని, ఈ నియోజకవర్గంలో 45 వేల ఎకరాలకు పోడుపట్టాలు ఇప్పించారని వివరించారు. ఈ ఎన్నికల్లో ఆమెను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేట్లు తాకనివ్వబోమంటూ కొంతమంది నాయకులు మాట్లాడుతున్నారని అన్నారు. కానీ అసెంబ్లీ గేట్లు తాకనిచ్చేది వాళ్లు కాదని, మీరేనని ప్రజలను ఉద్దేశించి అన్నారు. ఓట్లు వేసేది మీరని, భవిష్యత్ మీ చేతుల్లోనే ఉందని అన్నారు. అభివృద్ధిని చూసి ఓట్లు వెయ్యాలని అన్నారు. మళ్లీ మనమే గెలవబోతున్నామని, హరిప్రియ చెప్పిన విధంగా కొమరారాన్ని మండలం చేసుకుందామని అన్నారు. గెలిచాక మళ్లీ వచ్చి మీ మధ్యలోనే ఉండి మరోసారి మాట్లాడుకుందామని అన్నారు.

### పోడు పట్టాలిచ్చిన గొప్పనేత కేసీఆర్

*గిరిజనులను భూ యజమానులను చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే..*
*ఇల్లెందు ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్*

ఏజెన్సీలో పోడు భూములకు పట్టాలిచ్చిన మహానేత సీఎం కేసీఆర్ అని ఇల్లెందు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి హరిప్రియా నాయక్ పేర్కొన్నారు. గిరిజనులను పోడు భూములకు యజమానులను చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. మండలంలోని బొజ్జాయిగూడెంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఇల్లెందు నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు జరిగాయని, సంక్షేమ పథకాలు అమలయ్యాయని అన్నారు. కేవలం అభివృద్ధి పనులకే రూ.3001.19 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లెందు నియోజకవర్గంలో విద్య, వైద్య సౌకర్యాలను మెరుగుపరిచిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయకుండా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మోసం చేస్తే.. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నోరు మెదపకుండా ఈ ప్రాంతానికి అన్యాయం చేసిందని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో మీ ఆడబిడ్డగా మీ ముందుకు వచ్చిన తనను నియోజకవర్గ ప్రజలు నిండు మనసుతో దీవించాలని కోరారు. మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, సత్యవతి రాథోడ్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, మాలోత్ కవిత, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, వనమా వెంకటేశ్వరరావు, మహబుబాబాద్ జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు, బీఆర్ఎస్ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు కోనేరు చిన్ని, దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, జానీపాషా, ఎస్ రంగనాథ్, నాదెండ్ల శ్రీనివాసరెడ్డి, వరప్రసాద్, శీలం రమేశ్, హన్మంతరావు, తాతా గణేశ్, లక్ష్మణ్‌నాయక్, జేకే శ్రీను, కుంటా నవాబ్ తదితరులు పాల్గొన్నారు.



ఇల్లెందు ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియానాయక్


ములుగురూరల్: బీఆర్ఎస్ శ్రేణులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి
- ములుగు మండలంలో 100మంది బీఆర్ఎస్‌లో చేరిక

ములుగురూరల్, అక్టోబర్ 1 : ప్రతి కార్యకర్తకు అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటానని ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ములుగు మండలం పందికుంట, మల్లంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని ఆదరించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల నుంచి సుమారు 100 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా శ్రీనివాస్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోచంపల్లి మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు బాసటగా నిలిచాయన్నారు. గతంలో ఏళ్ల తరబడి పాలించిన ప్రభుత్వాలకు సాధ్యం కాని అభివృద్ధిని గడిచిన 10 ఏండ్ల పాలనలో సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. రాష్ట్రంలో ముచ్చటగా మూడో సారి బీఆర్ఎస్ గెలువడం ఖాయమని, ములుగులో సైతం నాగజ్యోతి భారీ మెజార్టీతో గెలువనున్నదని తెలిపారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా ములుగు గడ్డపై ఎగిరేది గులాబీ జెండానేనని అన్నారు. గులాబీ దళం అంతా ఏకతాటిపైకి వచ్చి నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గండ్రకోట సుధీర్‌యాదవ్, ఊర విష్ణువర్ధన్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాజిరెడ్డి, కొమురారెడ్డి, కుర్రి వేణు పాల్గొన్నారు.

## హస్తంకు బిగ్ షాక్

- సొంత గూటికి చేరిన వెంకటాపూర్ ఎంపీపీ
- ఆ పార్టీలో ఇమడలేక 4రోజుల్లోనే బీఆర్ఎస్‌లోకి..
- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన పోచంపల్లి

ములుగు, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్‌కు చెందిన వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజితా సమ్మయ్యగౌడ్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కూరేళ్ల రామాచారి, రామాంజాపూర్ వార్డు సభ్యులు అనిల్ టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సీతక్కకు షాకిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరి నాలుగు రోజులు గడువక ముందే తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి వారికి ములుగులో గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ వెంటే ఉంటారని అన్నారు. అలాగే ములుగు పట్టణానికి చెందిన పలు పార్టీల నాయకులు ఎమ్మెల్సీ పోచంపల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమాల్లో ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు, రోడ్లు భవనాల అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ మాడుగుల రమేశ్, పార్టీ ములుగు మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, వెల్తుర్లపల్లి సర్పంచ్ బొజ్జ జగన్‌మోహన్‌రావు, నాయకులు గండ్రకోట సుధీర్‌యాదవ్, కొండి రవీందర్, వెల్పూరి సత్యనారాయణరావు, బైకాని ఓదేలు, కాసీం, తైరెడ్డి మహేందర్‌రెడ్డి, బైకాని సాగర్, గరిగె రఘు, దూడబోయిన శ్రీనివాస్, వెంకటాపూర్ మండల సీనియర్ నాయకులు అబ్బ గోపాల్‌రెడ్డి, చంటి భద్రయ్య, మందల శ్రీధర్‌రెడ్డి, బొచ్చు సమ్మయ్య, వలీబాబా, కర్ర రవీందర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు రోజులు దగ్గరపడ్డయ్

- మీ ఆశీర్వాదమే ములుగు నియోజకవర్గ అభివృద్ధికి బాటలు
- గ్రామాలు, పల్లెలు అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం
- ప్రతి పక్షాలు చెప్పడమే కానీ చేసేదేమీ లేదు
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జననేత సీఎం కేసీఆర్
- ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి

వెంకటాపూర్, నవంబర్ 1 : కాంగ్రెస్ కుట్రలకు రోజులు దగ్గర పడ్డాయని ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని నల్లగుంట, లక్ష్మీదేవిపేట, ఎల్లారెడ్డిపల్లి, గంపోనిపల్లి, బూర్గుపేట, పట్వారిపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఆచరణకు సాధ్యం కాని మాటలు చెప్పడమే కానీ, చేసేదేమీలేదన్నారు. ములుగు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదమే అభివృద్ధికి పునాదులని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరాయన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. స్వరాష్ట్రంలో కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసుకొని సీసీ రోడ్లతో పాటు, మిషన్ భగీరథ, కల్యాణలక్ష్మి, షాదీముభారక్, రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు, బీసీలకు రూ.లక్ష లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గడిచిన ఐదేళ్లలో ఎమ్మెల్యే ఏం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. నియోజకవర్గంలో కనీసం తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ ములుగును జిల్లాగా, మల్లంపల్లిని మండలంగా, ఏటూరునాగారాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేశారన్నారు. గంపోనిపల్లి గ్రామంలో 50 కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు బీఆర్ఎస్‌లో చేరగా నాగజ్యోతి, మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు పార్టీలోకి ఆహ్వానించారు.


నాగజ్యోతికి పసుపు, కుంకుమ అందిస్తున్న సుమలత

## గెలుపే లక్ష్యంగా శ్రమించాలి..

- ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించాలి
- మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

మంథని, నవంబర్ 1: మంథని నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త శ్రమించాలని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. మంథనిలోని రాజగృహలో ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన మంథని మండలం లక్కెపూర్ గ్రామానికి చెందిన దువ్వాసి రవీందర్, గుంజపడుగుకు చెందిన యువకులు, మల్హర్ మండలం ఎడ్లపల్లి గ్రామానికి చెందిన పట్టి రాజక్క, సమ్మయ్య, అక్కినేని లక్ష్మయ్య, నాగయ్య, విజ్జగిరి శ్రీనివాస్, లక్ష్మణ్‌తో పాటు మరో 100 మంది పెద్ద ఎత్తున మహిళలు, గ్రామ పెద్దలు, మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామానికి చెందిన 50 మంది మహిళలు, గ్రామ పెద్దలు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ పుట్ట మధూకర్, మంథని ఎన్నికల ఇన్‌చార్జి, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.